క్లుప్తంగా

'బైరెడ్డి'కి శుభాకాంక్షలు



బైరెడ్డికి శుభాకాంక్షలు చెబుతున్న శీలం రాము

సింగరాయకొండ(మర్రిపూడి): వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడిగా నియమితులైన బైరెడ్డి సిద్ధార్థరెడ్డికి రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి శీలం రాము శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడలోని ఓ హోటల్లో బుధవారం నిర్వహించిన రాష్ట్ర యువజన విభాగం నూతన కమిటీ సమావేశంలో సిద్ధార్థరెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. తన నియామకానికి సహకరించిన సిద్ధార్థరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సుదర్శి వెంకట్రావు, అల్లాభక్షు, శీలం ప్రవీణ్, ఉమ పాల్గొన్నారు.

మంత్రి సురేష్‌ను కలిసిన బొట్ల రామారావు



మంత్రి అదిమూలపు సురేష్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న బొట్ల రామారావు

టంగుటూరు: రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి అదిమూలపు సురేష్‌ను ఆ పార్టీ బీసీ విభాగం జోనల్ ఇన్‌చార్జి, గొర్రెల పెంపకందారుల యూనియన్ జిల్లా సహాధ్యక్షుడు బొట్ల రామారావు బుధవారం తాడేపల్లిలోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రికి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, అభివృద్ధి పనులు, ప్రధాన సమస్య గురించి మంత్రితో చర్చించినట్లు రామారావు చెప్పారు.

మట్టి ఖర్చుల కింద రూ.10 వేలు అందజేత



నగదు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు నారాయణరెడ్డి, చిన వెంకటరెడ్డి

వెలిగండ్ల: రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో నర్సమాంబాపురం గ్రామానికి చెందిన ఉండేల వెంకటనారాయణరెడ్డి మృతి చెందాడు. మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు నగదును సచివాలయ ఉద్యోగిని మేఘన, వైఎస్సార్‌సీపీ నాయకులు చిలకల నారాయణరెడ్డి, ఉండేల చినవెంకటరెడ్డిలు ఉండేల గురవమ్మకు అందజేశారు.

శ్రీనివాసరావుకి ఘన సన్మానం

వెలిగండ్ల: పాఠశాలలను అభివృద్ధి పథంలో నడిపించిన శ్రీనివాసరావు సేవలు ప్రశంసనీయమని రాష్ట్ర మానవహక్కుల సంఘం అధ్యక్షులు డాక్టర్ షేక్ గౌస్ అన్నారు. మండలంలోని ఇమ్మడి చెరువు హైస్కూల్‌లో బుధవారం నూతనంగా ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావుకి ఘన సన్మానం నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

రేపు మండల సమావేశం

హనుమంతునిపాడు: మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 15వ తేదీ శుక్రవారం ఎంపీపీ గాయం సావిత్రి అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీఓ కె.లలిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమావేశం ఉదయం 11.00 గంటలకు ఎంపీడీఓ కార్యాలయంలో జరుగుతుందన్నారు. సమావేశానికి జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల స్థాయి అన్ని శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని కోరారు.

ముగ్గురు జూదరుల అరెస్ట్

పొన్నలూరు: మండలంలోని తేటుపేట గ్రామ పొలాల్లో పేకాట ఆడుతున్న ముగ్గురు జూదరులను స్థానిక పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో ఎస్సై పి.సాంబశివయ్య తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. జూదరుల నుంచి రూ.14,600 నగదు, మూడు బైకులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎస్సై తెలిపారు.

కొలతల ప్రకారం పని చేయించాలి

టంగుటూరు: కూలీలతో కొలతల ప్రకారం పని చేయించాల్సిన బాధ్యత మేట్లపై ఉందని ఒంగోలు క్లస్టర్ ఏపీడీ వెంకటస్వామి పేర్కొన్నారు. స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో ఉపాధి హామీ మేట్లకు బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కారుమంచి, కందులూరు, మర్లపాడు, మల్లవరప్పాడు, కొణిజేడు, ఎం.నిడమానూరు గ్రామాల మేట్లు, ఫీల్డు అసిస్టెంట్లు పాల్గొన్నారు. ఏపీడీ మాట్లాడుతూ.. కూలీలు కొలతల ప్రకారం పనిచేసి గిట్టుబాటు కూలి పొందాలని సూచించారు. కోర్సు డైరెక్టర్ ఏపీడీ బసవ సుబ్బారావు మేట్ల విధులు, బాధ్యతలను వివరించారు. కార్యక్రమంలో ఏపీఓ సుభాషిణి, ఈసీలు, టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రను విజయవంతం చేద్దాం



మర్రిపూడిలో శిక్షణ ఇస్తున్న పీడీ రమాదేవి



జరుగుమల్లిలో మాట్లాడుతున్న ఎంపీడీఓ జలజాక్షి

మర్రిపూడి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామీణ యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ సాంబశివరావు కోరారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఆడుదాం ఆంధ్రపై అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి కార్యక్రమం ప్రారంభమవుతుందని, బ్యాడ్మింటన్, క్రికెట్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు రేపటిలోగా ఆన్‌లైన్‌లో పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. క్రీడల నిర్వహణపై పీడీ రమాదేవి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఈఓ-1 ఎంవీ రంగయ్య, ఎంఈఓ-2 డీఆర్ ప్రసాదురెడ్డి, పీడీలు సుభాషిణి, ఎస్‌కే భాను, వలంటీర్లు పాల్గొన్నారు.

జరుగుమల్లి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర పోటీలను విజయవంతం చేయాలని ఎంపీడీఓ కె.జలజాక్షి కోరారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ కార్యదర్శులు, పీడీలకు సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ.. పంచాయతీల్లో పోటీల నిర్వహణకు క్రీడా స్థలాలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. మండలంలో ఇప్పటి వరకు 2482 మంది పేర్లు నమోదు చేసుకున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. ఏఓ పి.రామకృష్ణ, హౌసింగ్ ఏఈ అవినాష్, ఎంఈఓ బత్తల నాగేంద్రవదన్, ఏపీఎం భాగ్యలక్ష్మి, పీడీలు మురళీ మోహన్, హెప్సిబా, రమేష్, శ్రీనివాసులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆటోవాలా నిజాయితీ



పోలీసులకు బ్యాగు అప్పగిస్తున్న ఆటోడ్రైవర్ ఆదినారాయణ

సింగరాయకొండ(మర్రిపూడి): సింగరాయకొండ మండలానికి చెందిన ఆటోవాలా సిరిమల్లి ఆదినారాయణ తన నిజాయితీతో తోటి ఆటోడ్రైవర్లకు ఆదర్శంగా నిలిచాడు. ఈ సంఘటన బుధవారం సింగరాయకొండ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. సింగరాయకొండలోని గోపాల్‌నగర్‌లో నివసిస్తున్న ఆటో డ్రైవర్ ఆదినారాయణ కందుకూరులో ముగ్గురు మహిళలను ఎక్కించుకుని సింగరాయకొండ ఆర్టీసీ బస్టాండ్ వద్ద దింపాడు. ఈ క్రమంలో వారు ఆటోలో బ్యాగు మర్చిపోయారు. ఆ బ్యాగులో దుస్తులు, 4 సవర్ల బంగారు ఆభరణాలు ఉన్నాయి. బ్యాగు పోయిందని గ్రహించిన మహిళలు పోలీసులను ఆశ్రయించారు. అదే సమయంలో ఆదినారాయణ నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి బ్యాగును పోలీసులకు అప్పగించి నిజాయితీ చాటుకున్నాడు. పోలీసులు ఆ మహిళలకు బ్యాగు అప్పగించారు. ఆటోడ్రైవర్‌ను ఎస్సై టి.శ్రీరామ్, ఏఎస్సై షేక్ మహబూబ్‌బాషా అభినందించారు.

గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర



చేవూరులో కేంద్రప్రభుత్వ పథకాలు గురించి వివరిస్తున్న అధికారులు

కనిగిరి రూరల్: మండలంలోని పునుగోడు, ఏరువారిపల్లి పంచాయతీల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర బుధవారం నిర్వహించారు. తొలుత మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధానమంత్రి వీడియో సందేశాన్ని ప్రజలకు వినిపించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ 17 రకాల పథకాలు, వాటి లబ్ధి గురించి తెలిపారు. సర్పంచ్‌లు దమ్ము వెంకటయ్య, చెన్నుబోయిన తిమ్మయ్యల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, అధికారులు పి.జోత్స్నాదేవి, ఈఓపీఆర్డీ ఓ అన్నమ్మ, కార్యదర్శులు వి.రవి, బి.మల్లికార్జున, వైద్యాధికారి స్వప్న, ఏపీఎం జీవరత్నం, ఫకృద్దీన్, ఎంఎల్‌హెచ్‌పీఎస్, వీఓఏలు, ఆశాలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడ్లూరు: మండలంలోని చేవూరు, ఏలూరుపాడు గ్రామాల్లో బుధవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్ సూర్యనారాయణసింగ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకొని ఆర్థికంగా అభివృద్ధిని సాధించి జీవనోపాధులు పెంచుకోవాలన్నారు. గర్భిణులకు ప్రధానమంత్రి మాతృత్వ అభయాన్ కింద ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ నక్కల శ్రీనివాసులు, వ్యవసాయాధికారి రవికుమార్, వైద్యాధికారి సబీహా సుల్తానా, ఏపీఎం అశోక్ పాల్గొన్నారు.

హెచ్‌ఐవీ బాధితులకు పౌష్టికాహారం పంపిణీ



హెచ్‌ఐవీ బాధితులకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న దృశ్యం

సింగరాయకొండ(మర్రిపూడి): స్థానిక మదర్‌ల్యాండ్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం హెచ్‌ఐవీ బాధితులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా క్షయ నివారణ అధికారి సురేష్‌కుమార్ మాట్లాడుతూ.. హెచ్‌ఐవీ బాధితులకు ప్రభుత్వం ఉచితంగా మందులు అందజేస్తోందని పేర్కొన్నారు. క్రమం తప్పకుండా మందులు వాడుతూ వైద్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు పౌష్టికాహారం తీసుకుంటే జీవితకాలాన్ని పొడిగించుకోవచ్చన్నారు. హెచ్‌ఐవీ బాధితులకు ఉచితంగా ఎలక్ట్రీషియన్, బ్యూటీషియన్, టైలరింగ్, మగ్గం వర్క్ నేర్పిస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు, దాత చిమటశ్రీను చేతుల మీదుగా పౌష్టికాహారం ప్యాకెట్లను బాధితులకు అందజేశారు. సొసైటీ పీడీ జయరావు మాట్లాడుతూ.. దేవీ సీఫుడ్స్, చిమట శ్రీను మరికొందరి సహకారంతో 55 మందికి పౌష్టికాహారం అందజేసినట్లు తెలిపారు. సొసైటీ ప్రాజెక్టు మేనేజర్ శుభకిరణ్, ఏఎస్‌ఎం సంధ్య, సిబ్బంది కె.నాగమణి, వెంకట్రావు, ఎ.సుభాషిణి పాల్గొన్నారు.

స్టోన్ క్రషర్ ఏర్పాటుపై విచారణ



స్టోన్ క్రషర్ వద్ద విచారణ చేస్తున్న ఆర్డీఓ, మైనింగ్, విద్యుత్ శాఖాధికారులు

పామూరు: మండలంలోని ఇనిమెర్ల సమీపంలో నిర్వహిస్తున్న బాలాజీ స్టోన్ క్రషర్ నిబంధనలకు అనుగుణంగానే ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారని కనిగిరి ఆర్డీవో పాలపర్తి జాన్ ఇర్విన్ అన్నారు. ఇనిమెర్ల గ్రామ సమీపంలో నిర్వహిస్తున్న స్టోన్ క్రషర్ చెరువు ఆక్రమిత ప్రాంతంలో ఏర్పాటుచేశారని, పొల్యూషన్ సమస్య ఉందని, విద్యుత్ పోలాల్లో నుంచి వేశారని గ్రామానికి చెందిన రామక్రిష్ణారెడ్డి ఫిర్యాదు చేశారు. దీనిపై జిల్లా అధికారుల ఆదేశాలతో కనిగిరి ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్విన్ క్షేత్రస్థాయిలో పరిశీలించి క్రషర్ ప్రాంతం చెరువు ఆక్రమిత ప్రాంతం కాదన్నారు. మార్కాపురం మైనింగ్ డీడీ జగన్నాథరావు క్రషర్ ప్రాంతం మైనింగ్ అనుమతులు పొందిన ప్రాంతమని, నిబంధనలు అతిక్రమించలేదన్నారు. అదే విధంగా పొల్యూషన్ కూడా లేదని గ్రామం దూరంగా ఉందన్నారు. విద్యుత్ స్తంభాల ఏర్పాటుపై ప్రస్తుతానికి ఎలాంటి ఇబ్బందులు లేవని, అవసరమయితే వేరేచోటికి మారుస్తామని విద్యుత్‌శాఖాదికారులు చెప్పారు. కార్యక్రమంలో డీఎల్‌పీఓ శోభన్‌బాబు, విద్యుత్‌శాఖ డీఈ హరిబాబు, ఏఈ జిలానీ, మైనింగ్ ఏడీ వర్మ, క్రషర్ నిర్వాహకులు, అధికారులు పాల్గొన్నారు.

సామర్థ్యాల పెంపునకు ప్రత్యేక చొరవ చూపాలి



సీఎస్‌పురం ఎంపీపీఎస్‌లో రికార్డులు తనిఖీ చేస్తున్న ఎంఈఓ

సీఎస్‌పురం(పామూరు): విద్యార్థుల సామర్థ్యాల పెంపునకు ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలని మండల విద్యాశాఖాధికారి జగన్నాథం ప్రసాదరావు అన్నారు. స్థానిక ఎంపీపీఎస్ పాఠశాలతోపాటు మండలంలోని రెడ్డిగారిపల్లె ఎంపీపీఎస్ పాఠశాలను బుధవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎంఈఓ రికార్డులను పరిశీలించి రికార్డుల నిర్వహణపై పలు సూచనలు చేశారు. మధ్యాహ్న భోజనంలో మెనూ విధిగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల పూర్వపు స్థితిని గమనించి వారికి ప్రస్తుత తరగతిలో విద్యాబోధన తదనుగుణంగా చేయాలని సూచించారు. హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు ఉన్నారు.

జనవరిలో ఓటర్ల జాబితా



మాట్లాడుతున్న ఆర్డీఓ జాన్ ఇర్విన్

కనిగిరి రూరల్: స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో బుధవారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల నమోదుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ఓటర్ల నమోదు అధికారి(ఈఆర్ఓ), ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్విన్ మాట్లాడుతూ ఓటర్ల చేర్పులు, మార్పులపై తుది గడువు ముగిసినట్లు చెప్పారు. ఫారం 6 7,391, ఫారం 7 5,731, ఫారం 8 11,269 వచ్చినట్లు వెల్లడించారు. జనవరిలో నూతన ఓటర్ల జాబితా విడుదల అవుతుందన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులతో పలు అంశాలపై చర్చించారు. అనంతరం వీవీ ప్యాట్‌లపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్లు లక్ష్మీ నారాయణ, యు పుల్లారావు, ఏఎస్ఓ రమణారెడ్డి, రహమత్ బాషా, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు సానికొమ్ము రంగనాయకులరెడ్డి, వివిధ పార్టీల నాయకులు దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, సయ్యద్ యాసీన్, పీసీ కేశవరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పోశం పిచ్చయ్య, నారాయణ పాల్గొన్నారు.

గాంధీ, పొట్టిశ్రీరాములు విగ్రహాల ఏర్పాటు



గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలను ఆవిష్కరిస్తున్న దాత

మర్రిపూడి: స్థానిక గార్లపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలను దాత వాసవీక్లబ్ గవర్నర్ వెలుగూరి చంద్రశేఖర్, భాగ్యలక్ష్మి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ.. జాతిపిత మహాత్మాగాంధీ, పొట్టిశ్రీరాములు భారత జాతికి చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. దాత బి.వెంగళరావు విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. హెచ్‌ఎం తూగుట్ల భిక్షాల్‌రెడ్డి విగ్రహ దాతలను అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో కాలువ నాగేంద్రబాబు, లావణ్య, నరేష్, చెంగలయ్య, ఉపాధ్యాయులు రమేష్, గౌస్ భాషా, శ్రీరాంమురళి, స్వర్ణశ్రీ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ యువజన విభాగం కార్యదర్శిగా మణికంఠేశ్వరరెడ్డి



పూసపాటి మణికంఠేశ్వరరెడ్డి

కొండపి(జరుగుమల్లి): కొండపి మండల పరిధిలోని కె.ఉప్పలపాడు గ్రామానికి చెందిన పూసపాటి మణికంఠేశ్వరరెడ్డి వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శిగా నియమితులయ్యారు. తనను పదవిలో నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి, మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

పోలి ఉత్సవంలో పాల్గొన్న మహిళలు

కొండపి(మర్రిపూడి): కొండపి మండలం కె.ఉప్పలపాడు గ్రామంలోని మల్లికార్జున స్వామి ఆలయంలో బుధవారం తెల్లవారుజామున పోలి ఉత్సవం నిర్వహించారు. కార్తీక మాసం ముగింపు సందర్భంగా మహిళలు ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా పూలతో అలంకరించిన నీటి తొట్టిలో దీపాలు వదిలారు. పోలి స్వర్గం కథను ఆలకించి, సూర్య నమస్కారాలు చేశారు. మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

54 మందికి వైద్య పరీక్షలు



మహిళకు వైద్య సేవలు చేస్తున్న డాక్టర్ రేష్మి

జరుగుమల్లి: ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారని కామేపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి జి.రేష్మి పేర్కొన్నారు. బుధవారం చతుకుపాడు గ్రామంలో 54 మందికి వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేశారు. ఏఎన్‌ఎం సునీత, ఎంఎల్‌హెచ్‌పీ మెర్సీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పొగాకులో అన్యపదార్థాలు లేకుండా చూసుకోవాలి

● వేలం నిర్వహణాధికారి సునీల్‌కుమార్



వెంకటకృష్ణాపురంలో పొగాకు పంటను పరిశీలిస్తున్న వేలం నిర్వహణాధికారి సునీల్‌కుమార్

మర్రిపూడి: పొగాకులో ఎలాంటి అన్యపదార్థాలు లేకుండా చూసుకోవాలని కొండపి వేలం నిర్వహణాధికారి సునీల్‌కుమార్ పొగాకు రైతులకు సూచించారు. మండలంలోని వెంకటకృష్ణాపురం గ్రామంలో బుధవారం పొగాకు పంటలో ఉత్తమ యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పొగాకు తోటలను పరిశీలించిన అనంతరం వేలం నిర్వహణాధికారి మాట్లాడుతూ.. పొగాకు రెలిపే సమయంలో మొక్క కింది భాగంలోని ఆకుల్లో గడ్డి, కలుపు మొక్కలు కలవకుండా చూసుకోవాలన్నారు. ఆకు అల్లే ప్రాంతం, షెడ్లను శుభ్రం చేసుకోవాలన్నారు. పొగాకు బేళ్లు కట్టే సమయంలో ఇరువైపులా కాగితాలు పెట్టరాదని రైతులకు సూచించారు. పొగమల్లె సమూలంగా నిర్మూలించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అధిక విస్తీర్ణంలో పొగాకు పండించడం, అద్దెకు బ్యారన్లు తీసుకోవడం మానుకోవాలని చెప్పారు. బ్యారన్ ఉన్నవారు మాత్రమే పొగాకు సాగుచేసుకోవాలన్నారు. క్రిమిసంహారక మందులు వీలైనంత వరకు తగ్గించాలని సూచించారు. కార్యక్రమంలో టి.సాయికుమార్, వివిధ పొగాకు కంపెనీల క్రాప్ డెవలప్‌మెంట్ మేనేజర్లు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాల లబ్ధి



ఇనిమెర్లలో సంక్షేమపథకాల లబ్ధి ప్రదర్శన బోర్డు ఆవిష్కరిస్తున్న అధికారులు, నాయకులు

పామూరు: పార్టీ, కులం, మతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తోందని ఈఓపీఆర్డీ కేఎల్.శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఇనిమెర్ల సచివాలయ పరిధిలో బుధవారం సర్పంచ్ సిద్ధమూర్తి లక్ష్మీనారాయణరెడ్డి అధ్యక్షతన వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు వాట్లాడుతూ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు క్షేత్ర స్థాయిలో ఇంటింట సర్వేచేసి అర్హులకు ప్రభుత్వ పథకాలు అందించడంలో కీలకపాత్ర వహిస్తున్నారన్నారు. ఈసందర్భంగా సంక్షేమ పథకాల లబ్ధి ప్రదర్శన బోర్డును ఆవిష్కరించారు. అనంతరం సర్వే కిట్లను వలంటీర్లకు పంపిణీచేసి గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కోఆప్షన్ షేక్.నాయబ్‌రసూల్, పీఎస్ ప్రసాదు, జేసీఎస్ కన్వీనర్ ఖాదర్‌బాషా, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, జి.గోవిందయ్య, దుగ్గిరెడ్డి శీతారామిరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, జి.వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో సత్తా చాటేందుకే ఆడుదాం ఆంధ్రా



పామూరులో కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ, నేతలు

పామూరు: క్రీడా సత్తాను వెలికితీసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహింప తలపెట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో మండలంలోని 19 సచివాలయాల కార్యదర్శులకు ఆడుదాం ఆంధ్రాలో భాగంగా కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఏసురత్నం, కో ఆప్షన్ షేక్.నాయబ్‌రసూల్, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, పీఎస్ వి.బ్రహ్మానందరెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, ఖాదర్‌బాషా, ఎంపీటీసీ షేక్.అబ్దుల్, కందుల శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం విజయవంతం చేయాలి



రామగోపాలపురంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ సుకుమార్

వెలిగండ్ల: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ టి.సుకుమార్ అన్నారు. మండలంలోని రామగోపాలపురంలో బుధవారం సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లతో ఎంపీడీఓ టి.సుకుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సుకుమార్ మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీ నుంచి 21వ తేదీ వరకు రామగోపాలపురం, ఇమ్మడిచెరువు, పి.రాళ్లపల్లి, మరపగుంట్ల సచివాలయాల్లో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కుప్పనబోయిన వెంకట్రామయ్య, బొబ్బా వెంకటరెడ్డి పాల్గొన్నారు.

పట్టాదారుల జాబితాలు సిద్ధం చేయాలి

సీఎస్‌పురం(పామూరు): 2003 సంవత్సరానికి ముందు అసైన్‌మెంట్ కమిటీల ద్వారా ఇచ్చిన పొలాల పంపిణీకి సంబంధించి లబ్ధిదారుల జాబితాలను త్వరితగతిన సిద్ధం చేయాలని కనిగిరి ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్విన్ వీఆర్‌వోలను ఆదేశించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో బుధవారం తహసీల్దార్ షేక్.నాగూర్ మీరా అధ్యక్షతన నిర్వహించిన వీఆర్‌ఓల సమావేశంలో ఆర్డీఓ ఇర్విన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గడిచిన 20 ఏళ్లకు ముందు అసైన్‌మెంట్ కమిటీలద్వారా ఇచ్చిన పట్టాలను రిజిస్టర్ చేసుకునే హక్కు కల్పించిందన్నారు. కాగా నాడు పట్టాలు పొందిన వారు, పొలాల సాగు స్థితిగతులు, ప్రస్తుత సాగుదారులు పూర్తి వివరాలు యుద్ధప్రాతిపదికన పారదర్శకంగా సేకరించాలని వీఆర్‌ఓలకు సూచించారు.